గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలి

- రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి
- 'వ్యవసాయ రంగ పరిస్థితులు-ప్రత్యామ్నాయ విధానాలు' సదస్సులో తీర్మానం
- 15 తీర్మానాలకు ఆమోదం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/కార్పొరేషన్

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని 'వ్యవసాయ రంగ పరిస్థితులు-ప్రత్యామ్నాయ విధానాలు' అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సదస్సులో తీర్మానించారు. మొత్తం 15 తీర్మానాలకు ఆమోదం తెలిపారు. సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. విధాన పత్రాన్ని, తీర్మానాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి ప్రవేశపెట్టగా సదస్సులో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. **ఆ తీర్మానాలు ఇలా...**

అభివాదం చేస్తున్న వామపక్ష, రైతు సంఘాల నాయకులు

- వ్యవసాయ రంగం అభివృద్ధికి కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలి. వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్ణీత కాల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేయాలి. కృష్ణానది జలాల పంపిణీపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్‌ను రద్దు చేయాలి.
- రైతులు పండించిన అన్ని పంటలకు పెట్టుబడిపై 50 శాతం ఆదాయం వచ్చేలా మద్ధతు ధరలు నిర్ణయించి అమలు చేయాలి. ధాన్యానికి క్వింటాలు కనీస మద్దతు ధర రూ.2810 అమలు చేయాలి.
- రైతులు, కౌలు రైతులకు రూ.2 లక్షల వరకు అన్ని రకాల బ్యాంకుల రుణాలు మాఫీ చేయాలి. కేరళ తరహాలో రాష్ట్రంలో రైతు రుణ విమోచన చట్టం తీసుకురావాలి.
- రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు రూ.2 లక్షల వరకు సున్నా వడ్డీకి, రూ.5 లక్షల వరకు పావలావడ్డీకి బ్యాంకు రుణాలు ఇవ్వాలి.
- రైతు భరోసా రూ 13,500 స్థానంలో ఎకరాకు రూ. 10 వేల చొప్పున 10 ఎకరాల వరకు రైతులకు, కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలి.
- అన్ని పంటలకు సమగ్ర పంటల బీమా అమలు చేయాలి. ప్రైవేటు కార్పొరేట్ కంపెనీల లాభాల కొరకు ఉద్దేశించబడిన ప్రధాన మంత్రి ఫసల్ బీమాను తిరస్కరించాలి.
- పోలవరం ముంపు బాధితులకు పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించి, పోలవరం నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలి.
- వ్యవసాయ మోటార్‌లకు మీటర్లు పెట్టి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును ఎత్తి వేసే విద్యుత్ రంగ సంస్కరణలు విరమించుకోవాలి.
- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటుచేయాలి. పండ్ల తోటల రైతులకు గతంలో లాగా డ్రిప్, తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు సబ్సిడీతో ఇవ్వాలి.
- పాల రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇవ్వాలి. రాష్ట్రంలో సహకార పాలడైరీలను అమూల్ నుండి కాపాడాలి.
- మూతపడిన సహకార చక్కెర పరిశ్రమలను, సహకార పాల డైరీలను పునరుద్ధరించాలి.
- ప్రభుత్వ అవసరాలకు భూసేకరణ సందర్భంగా 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలి. పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించిన తరువాతనే భూమిలో ప్రవేశించి నిర్మాణం చేపట్టాలి.
- విద్యుత్ సవరణ బిల్లు 2022ను వెనక్కు తీసుకోవాలి.

సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి

రాబోయే కాలంలో రైతుల భవిష్యత్తు కోసం సమరశీల ఉద్యమాలకు రైతులు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ పోరాటాల ఫలితంగానే రైతులకు రాయితీలు వచ్చాయన్నారు. రాష్ట్రంలోని 679 మండలాల్లో 300 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని కాపాడే దిశగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. పంట నష్టాన్ని గుర్తించి గ్రామ యూనిట్‌గా కరువు సాయం ప్రకటించాలన్నారు. మెట్ట ప్రాంత రైతులను ఆదుకునేందుకు ప్రాజెక్టులు కట్టడమే మార్గమన్నారు. గుర్తించిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాజెక్టుల కోసం ఏటా బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని, వ్యవసాయం గిట్టుబాటు కావడం కోసం స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. మద్దతు ధర కోసం చట్టం చేయాలని, సమగ్ర పంటల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ ఎత్తేయడానికే స్మార్ట్ మీటర్ల కుట్ర అని, ఆ విధానాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి

రైతుల రత్నాలు లేవు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

నవరత్నాల్లో రైతుల రత్నాలు లేవని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన పార్టీలన్నీ జైలు, బెయిల్ గురించి మాట్లాడుతున్నాయని, ఒక్క నాయకుడు కూడా వ్యవసాయం గురించి మాట్లాడటం లేదని అన్నారు. రైతుకు వ్యవసాయం పట్ల విశ్వాసం తగ్గిపోయిందని, ఫలితంగా ధాన్యం కొరత ఏర్పడుతుందని చెప్పారు. ఐదేళ్లలో ఎప్పుడూ లేనంత తక్కువగా సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించారని, కేటాయించిన దాంట్లో 56 శాతమే ఖర్చు చేశామని జలవనరుల శాఖ మంత్రే అసెంబ్లీలో చెప్పారని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన సాగునీరు అందించే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వాలు సంపన్నులకు ఉపయోగపడే విధానాలు తప్ప పేదలకు ఉపయోగపడే విధానాలు పాటించడం లేదన్నారు. వాస్తవాల గురించి మాట్లాడకుండా మోడీ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలోని మూడు పార్టీలూ మోడీకే సేవ చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు మొత్తం మోడీ చుట్టూ తిరుగుతున్నాయని, ఆ రాజకీయాలను ప్రజా సమస్యల వైపు మళ్లించేందుకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నవంబర్ 7న విజయవాడలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని, ఢిల్లీ నుండి గ్రామస్థాయి వరకు మిగతా రంగాల కన్నా ఎక్కువ కష్టాల్లో ఉన్నది వ్యవసాయ రంగమేనని చెప్పారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నరసింహులు మాట్లాడుతూ స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి ఆహార కొరత లేకుండా చేయాలని సూచించారు. కర్నూలు, అనంతపురం జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని కోరారు. నంద్యాల జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఎ.రాజశేఖర్, అనంతపురం జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, కర్నూలు జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటేశులు, జి.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బి.రామాంజినేయులు, పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ పాల్గొన్నారు.

స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

జిల్లాలో 17వేల గృహాలు పూర్తి

- కలెక్టర్ డాక్టర్ సృజన - ఓర్వకల్‌లో గృహ ప్రవేశాలు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జగనన్న కాలనీలో దాదాపుగా జిల్లాలో 17వేల గృహ నిర్మాణాలు పూర్తి చేసినట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. గురువారం వైఎస్ఆర్ జగనన్న హౌసింగ్ కాలనీ లేఔట్‌లను సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఓర్వకల్లు మండల కేంద్ర సమీపంలోని వైఎస్ఆర్ జగనన్న కాలనీ లేఔట్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీ మధుసూదన్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్లు రాష్ట్రముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా ఓర్వకల్లులో అందమైన కాలనీలో గృహోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరో 20 వేల ఇళ్లు కూడా చివరి దశలో ఉన్నాయని, వాటిని నిర్మాణాలు కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలో అందించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నేషనల్ హై వే , ఇతర ప్రాజెక్టుల కోసం త్యాగాలు చేసిన రైతులకు ఎలాంటి నష్టం జరుగకుండా తగిన న్యాయం చేస్తామని కలెక్టర్ హామీనిచ్చారు. కర్నూలు ఎంపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకేసారి ఇన్ని లక్షల ఇళ్లు పేద ప్రజలకు ఇవ్వడం అనేది ఒక చారిత్రాత్మకమైన విషయమన్నారు. పేదల సంక్షేమమే పరమావధి గా ముఖ్యమంత్రి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రీన్ కో నుండి వేస్తున్న హై టెన్షన్ వైర్లు వేయుటకు ఇక్కడున్న రైతులందరూ సహకరించాలని రైతులకు సూచించారు. నేషనల్ హైవే ద్వారా నష్టపోయిన రైతులకు తగిన న్యాయం చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు.. ఓర్వకల్లులో ప్రభుత్వం విలువైన స్థలాలను మంజూరు చేసిందని, వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎమ్మెల్యే లబ్ధిదారులకు సూచించారు. తదనంతరం ఓర్వకల్లు మండల కేంద్ర సమీపంలో ఉన్న వైఎస్ఆర్ జగనన్న కాలనీ లేఔట్ నందు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. తర్వాత సాయిపోగు పద్మావతమ్మ , సాయి పోగు హనుమంతు ఇంటిని ప్రారంభించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి సిద్ధలింగమూర్తి, ఓర్వకల్ తహసిల్దార్ శివరామిరెడ్డి , హౌసింగ్ ఇఇ నాగరాజు, ఎంపిడిఒ శివ నాగప్రసాద్, ఇంఛార్జి సర్పంచి నాగేశ్వరమ్మ, జెడ్పిటిసి రంగనాథ్ గౌడ్, ఎంపిపి తిప్పన్న, ఎంపిటిసి షాకిరున్నీసా, వైస్ ఎంపిపి పద్మనాభ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు

కాసుల కక్కుర్తి...

- ఒకే ఇంటి పట్టాను ఇద్దరికి ఇచ్చిన రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి- పత్తికొండ..

కాసులకు కక్కుర్తిపడి ఒకే ఇంటి పట్టాను రెవిన్యూ అధికారులు ఇద్దరు లబ్ధిదారుల పేరున తయారు చేశారు. ఈ సంఘటన పత్తికొండలో చోటుచేసుకుంది. పేదలకు అందించే ఇంటి పట్టాలు రెవెన్యూ అధికారులు చేతివాటాన్ని ప్రదర్శిస్తూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. పత్తికొండ పట్టణ శివారులోని ఆదోని రోడ్డు కాశిరెడ్డి ఆశ్రమం వెనకవైపు సర్వే నంబర్ 150లో 2020 సంవత్సరంలో పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చారు. చల్లా పద్మావతి అనే మహిళకు 37వ నెంబర్ ప్లాట్‌ను అందించారు. ఇదే ప్లాట్‌ను విఆర్‌ఒ సమీరా అనే మహిళతో రూ.50 వేలు లంచం తీసుకొని డూప్లికేట్ పట్టా ఇచ్చారు. ప్రస్తుతం 37వ నెంబర్ ప్లాటు ఇద్దరు లబ్ధిదారులు తమదే అంటూ రెవెన్యూ కార్యాలయం చుట్టూ నెలలు తరబడి తిరుగుతూ ఉన్నారు. అర్హులు అయిన పద్మ న్యాయం కోసం ప్రజాప్రతినిధులు అధికారులు చుట్టూ తిరిగినా పట్టించుకునే పరిస్థితిలేదు. డబ్బులకు ఆశపడి రెవెన్యూ అధికారులు పేదల జీవితాలతో ఆటలాడుతున్నారని, సామాన్యులు రెవెన్యూ అధికారుల పట్ల అసహ్యాంచుకుంటున్నారు. ఈ విషయంపై ఎమ్మార్వో విష్ణు ప్రసాద్‌ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని ఏదైనా జరిగి ఉంటే పరిశీలిస్తామన్నారు.

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న టిజి.భరత్

జోహరాపురం ప్రజల సమస్యలు తీరుస్తా

టిడిపి కర్నూలు ఇన్చార్జి టి జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : జోహరాపురంలో నెలకొన్న సమస్యలను తాను పరిష్కరిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి.భరత్ అన్నారు. తనను ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తానని హామీ ఇచ్చారు. గురువారం జోహరాపురంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరం అభివృద్ధి చెందా లంటే తనను గెలిపించాలని కోరారు. తాను గెలిచిన తర్వాత కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఒక్క కంపెనీ వచ్చినా వేలాది మందికి ఉపాధి అవ కాశాలు దొరుకుతా యన్నారు. ప్రజలు ఆలోచించాలని కోరారు. తనను ఎమ్మె ల్యేగా చేసుకొనితన పనితీరు చూడాలని కోరుతున్నట్లు చెప్పారు. ఇక ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత తనదని టిజి భరత్ భరోసా ఇచ్చారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. టిడిపి నేతలు మోహన్, మాధవస్వామి, శ్రీనివాసులు, శాంతన్న, బలస్వామి, వెంకటయ్య, తిమ్మోజి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాసులు గౌడ్, శాంతమ్మ, చిట్టెమ్మ, ఎల్ల గౌడ్ పాల్గొన్నారు.

ఇ-కెవైసి వంద శాతం పూర్తి కావాలి : జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

రైతుల ఈ-కెవైసి వంద శాతం పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోనుండి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష చేపట్టారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి రైతుల ఈ-కెవైసి పెండింగ్ ఉన్న గ్రామాలను విఆర్‌ఒలతో ఫార్మర్ అథెంటికేషన్ రేపు మధ్యాహ్నం నాటికి పూర్తి చేయాలన్నారు. అదే విధంగా శనగ విత్తనాలను సబ్సిడీతో రైతులకు అందజేస్తున్నామన్నారు. రీసర్వేకు సంబంధించి ఇంకా 5707 సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. సి.బెలగల్, ఉయ్యాలవాడ మండలాలు కాస్త వెనుకంజలో ఉన్నాయని సదరు గ్రామాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఫేజ్-3లో పెండింగ్ ఉన్న మండలాల గ్రౌండ్ ట్రూథింగ్‌తో ఎల్‌బిఎం జనరేషన్ కూడా పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి మండల,డివిజన్ స్థాయిలో అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్ కార్యాలయాలలో సరైన మౌలిక సదుపాయాలు లేని వివరాలను సేకరించి పంపించాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్‌డిఒలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఆదోని, కర్నూలులో జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఏర్పాటుకు గాను 15 సెంట్ల అనువైన స్థలాన్ని గుర్తించాలన్నారు. అదే విధంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసిఎల్) ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కర్నూలు ఆర్‌డిఒను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ మధుసూదన్‌రావు, కెఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్న లక్ష్మి, డిపిఒ నాగరాజు నాయుడు, సర్వే ఎడి మణికన్నన్, విజయ సారథి, డిఎల్‌పిఒ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంఏ.హాఫీజ్‌ఖాన్

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

మేలు జరిగితేనే ఆశీర్వదించండి : ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్

అర్హత కలిగి ఉన్న ప్రతి పేద వారి ఇంటికి సంక్షేమ పథకాలు దూసుకెళ్తున్నాయని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హఫీజ్ ఖాన్ అన్నారు. 46వ వార్డ్‌లో గురువారం కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆధ్వర్యంలో 119వ సచివాలయం పరిధిలో నరసింహారెడ్డి నగర్‌లోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఎమ్మెల్యే వీధిలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయన దృష్టికి పలు సమస్యలను వివరించారు. అధికారులకు ఫోన్ చేసి అప్పటికప్పుడే పరిష్కారం చేసారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రజా సమస్యలు పట్టమని, కేవలం రాజకీయ మాత్రమే కావాలన్నారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అందుకే నిరంతరం ప్రజాక్షేత్రంలోని ఉంటామన్నారు. 46వ వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ వాసు, వార్డ్ ముఖ్య నాయకులు శౌరి, విజయకుమారి, సురేష్, ఆంజనేయులు, విజయ్ భాస్కర్‌రెడ్డి, చున్నుభాయ్, కమాల్‌బాషా, కిరణ్, మల్లికార్జున, కష్ణవేణి, కో ఆప్షన్ మెంబర్లు, నయీమ్ పాషా, కార్పొరేటర్ జుబైర్ అహ్మద్, మాబుస భాయ్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

'జెమ్ కేర్ కామినేని'లో 600 మందికి ఉచిత ఆర్థరైటిస్ స్క్రీనింగ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కర్నూలు కొత్త బస్టాండ్ సమీపంలోని జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్‌లో ప్రపంచ ఆర్థ రైటీస్ డే సందర్భంగా గురువారం ఉచిత ఆర్థరైటిస్ స్క్రీనింగ్ నిర్వహించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు సివిఎస్ రవిబాబు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 600 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. రూ.3000 విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ కన్సల్టేషన్, ఫిజియో థెరఫీ కన్సల్టేషన్, ఎక్స్ రే, బోన్ మినరల్ డెన్సిటీ(బిఎండి), బిఎంఐ స్క్రీనింగ్, బిపి చెక్‌అప్ , షుగర్ పరీక్షలు నిర్వహించామన్నారు. నేటి నుండి మూడు వారాలు వరకు పిఆర్‌పి ఇంజక్షన్ పై 20 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ శృతి, జనరల్ సర్జన్ డాక్టర్ బాల మురళీ కృష్ణ, డాక్టర్ రామ్ మోహన్, డాక్టర్ గణేష్ (సిఒఒ), డిజిఎం మార్కెటింగ్ హెడ్ రమణ బాబు, ఆపరేషన్స్ హెడ్ నదీమ్ పాల్గొన్నారు.

డాక్టర్ రవిబాబును అభినందిస్తున్న వైద్యులు , సిబ్బంది

మహిళా సాధికారతే టిడిపి ధ్యేయం : గౌరు చరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివద్ధితో పాటు మహిళా సాధికారత లభిస్తుందని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 30వ వార్డులో బాబుతో నేను, మహిళలతో రచ్చబండ కార్యక్రమం, బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గౌరు చరిత రెడ్డి 31వ వార్డ్ శరీన్ నగర్, ఒబయ్యా నగర్ కాలనీలో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ గురించి, ప్రజలకు బాబుతో నేను కరపత్రాలు, మహిళలతో రచ్చబండ కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేశారు. మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వార్డ్ ఇంచార్జి శైలజ యాదవ్, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, మాజీ ఎంపిపి వాకటి మాధవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యేలు

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని కర్నూలు, పత్తికొండ, కోడుమూరు ఎమ్మెల్యేలు ఎంఏ. హాఫీజ్ ఖాన్,కె.శ్రీదేవి, జె.సుధాకర్ అన్నారు. గురువారం ఆయా నియోజవర్గాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యేలు పర్యవేక్షించారు. కర్నూలు జోహారాపురం ,అర్బన్ హెల్త్ సెంటర్ లోని 17వ,18వ, వార్డులలో జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ పాల్గొన్నారు. కార్పొరేటర్లు క్రైప పద్మలత రెడ్డి, పల్లవి పాల్గొన్నారు. జగన్నఆరోగ్య సురక్ష ప్రాధాన్యతను వివరించారు.

క్రిష్ణగిరి : జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. క్రిష్ణగిరి మండలం చిట్యాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షలో ఆమె పాల్గొన్నారు. ఎంపిపి డాక్టర్ వెంకటరామిరెడ్డి, జడ్పిటిసి కెఇ. సుభాషిని, ఎంపిడిఒ విశ్వమోహన్, క్రిష్ణగిరి స్థానిక డాక్టర్ ప్రదీప్, డాక్టర్ హేమలత, డాక్టర్ శశిర, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ మహమ్మద్ ప్రదీప్ పాల్గొన్నారు. మద్దికెర, వెల్దుర్తి, మండలాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

సి బెళగల్ : మండలంలోని బ్రాహ్మణదొడ్డిలో సర్పంచి దస్తగిరి సమక్షంలో యంత్రాంగం ఆరోగ్య సురక్ష చేపట్టారు.ఎమ్మెల్యే సుధాకర్ హాజరై అభివృద్ధి పథకాలను గూర్చి, ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించారు.అంగన్వాడీలు శిబిరంలో సిబ్బంది చేపట్టిన సేవలు, బాలింతల, గర్భిణీల, బాలలపౌష్టికాహారం ఏర్పాట్లపై సంతప్తిని వ్యక్తం చేశారు.

క్రిష్ణగిరి మండలం చిట్యాలలో మాట్లాడుతున్న శ్రీదేవి

స్మశాన వాటికలో ముళ్లకంప తొలగింపు

ప్రజాశక్తి-కోడుమూరు

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కోడుమూరు స్మశాన వాటికలో ముళ్లకంపలు తొలగింపు కోడుమూరు పట్టణంలో ఉన్న స్మశాన వాటికలు కంప తొలగింపు చర్యలు ఈరోజు నుండి మొదలు పెట్టామని సర్పంచి భాగ్యరత్న, ఇఒ అజయ్ భాస్కర్ తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు ముస్లిం మైనారిటి సంబంధించిన స్మశానం వాటికను కంప తొలగించే ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. వీలైనంత త్వరలో అన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచితో పాటు, భర్త ఆంధ్రయ్య, ముస్లిం సోదరులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రకోట పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి కుమారుడు, వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, స్నేహితులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాల, శాలువాలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ వైఎస్ ఎంపిపి బిఆర్.బసిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు, వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, కదిరికోట దివ్యకళ, టౌన్ బ్యాంకు ఛైర్మన్ కొమ్ము రాజశేఖర్, ఎంపిపి గొల్ల కేశన్న, వైస్ ఛైర్మన్ పొలయ్య, కోఆర్డినేటర్ స్టోర్ ఛైర్మన్ షబ్బీర్, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఒ బంగారమ్మ, సిఐ మధుసూదన్ రావు, మోహన్ రెడ్డి, ఎస్ఐలు మస్తాన్ వలీ, నిరంజన్ రెడ్డి, డిఇ మనోహర్ రెడ్డి, వైసిపి నాయకులు కదిరికోట సునీల్ కుమార్, ముగతి విరుపాక్షి రెడ్డి, శివప్ప గౌడ్, సోగనూరు భీమ్ రెడ్డి, లక్ష్మికాంత రెడ్డి, గోనెగండ్ల బందే నవాజ్, తిరుమల రెడ్డి, వెంకటాపురం బజారి, బుట్టా రంగయ్య, రియాజ్, కాసీమ్ బేగ్, సుధాకర్ రెడ్డి, పాల శ్రీనివాస రెడ్డి, శివ ప్రసాద్, సాబుద్దీన్, ఇసాక్, గుండ్లకొండ నరసింహులు, విశ్వనాథ్, రమేష్, వడ్డే వీరేష్, తారా రాజశేఖర్, తట్టే బుడ్డప్ప, కోటేకల్ లక్ష్మన్న, కడివెళ్ల రంగస్వామి పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దుకు పోస్టు కార్డు ఉద్యమం

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప

ప్రజాశక్తి - ఆస్పరి

పోస్టు కార్డు ఉద్యమం చేపడుతున్న నాయకులు

సిపిఎస్ రద్దు కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం చేపడుతున్నామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి దేవపాల్ తెలిపారు. గురువారం మండలంలోని ములుగుందం, బనవనూర్, కారుమంచి, కైరుప్పల, పుప్పాలదొడ్డి, బిల్లేకల్ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి దేవపాల్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ స్థానంలో ఒపిఎస్‌ను ప్రవేశ పెడుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిపిఎస్‌ను రద్దు చేస్తానన్న హామీని మరిచి జిపిఎస్‌ను ప్రవేశపెట్టడం సరికాదన్నారు. పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి బాబు, ఆదెప్ప, మోదీన్ బాష, ఖలీల్, రంగన్న, అనిల్ కుమార్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైసిపి లక్ష్యం

- మున్సిపల్ ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ బి.శాంత, వైసిపి ఇన్‌ఛార్జీ జయమనోజ్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 39వ వార్డు నిజాముద్దీన్ కాలనీలో కౌన్సిలర్ ఎరుకల లక్ష్మితో కలిసి పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి అధికారులతో చర్చించారు. మనోజ్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో ప్రతి కుటుంబం ఏదో ఒక రూపంలో లబ్ధి పొందిందన్నారు. 2024లో ప్రజల ఆశీస్సులతో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, స్టేట్ డైరెక్టర్ రేణుక, మంజుల, కౌన్సిలర్లు సురేష్, గోవిందు, శ్రీలక్ష్మి, రామకృష్ణ, దుర్గప్ప, సన్నీ, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర, నరసింహులు, ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, అనుపమ, విద్యుత్ అధికారులు హనుమంతు, నాయక్, కృపాకర్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న దివాకర్‌రెడ్డి

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని గంగులపాడు గ్రామంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ, లీగల్ సెల్ అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో 'బాబుతో నేను' నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, ఇంటింటికీ వెళ్లి అక్రమ కేసుల గురించి ప్రజలకు వివరించారు. పరిపాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని, టిడిపితోనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని దివాకర్ రెడ్డి తెలిపారు. రాఘవేంద్ర స్వామి, శివ, ఆర్‌టిఎస్ కన్వీనర్ దశరథ రాముడు, అంజి పాల్గొన్నారు.

ఆలూరులో ప్రధాన రహదారి వేయాలి

- దుమ్ము, ధూళితో రోడ్డెక్కిన జనాలు

ప్రజాశక్తి-ఆలూరు

ఆదోని నుంచి ఆలూరు, చింతకుంట వరకు 167వ జాతీయ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని రోడ్డుకిరువైపులా ఉన్న దుకాణదారులు, పట్టణ ప్రజలు రోడ్డెక్కారు. నాలుగేళ్లుగా రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. పట్టణంలోని రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం కోసం రోడ్డుకిరువైపులా ఉన్న చిన్న వ్యాపారుల దుకాణాలను తొలగించి ఏడాది అవుతోంది. ఇంతవరకు డ్రెయినేజీ, రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో చిన్న వ్యాపారులు ఆర్థికంగా కోలుకోలేక పోతున్నారు. జాతీయ రహదారి నిర్మాణం ఎస్‌ఆర్‌కె కన్‌స్ట్రక్షన్ చేపడుతోంది. ఆలూరు పట్టణంలో, బెల్లిగుండు ఆంజనేయస్వామి నూతన విగ్రహం ఆవరణలో భయానక రోడ్డు ఉండడంతో ప్రమాదాలకు గురై మృతి చెందిన సంఘటనలూ ఉన్నాయి. మంత్రి ఇలాఖా, నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ దుమ్ము, ధూళితో పట్టణ ప్రజలు, వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని దుకాణదారులు, ప్రజలు ధర్నా చేపట్టారు. ట్రాఫిక్ స్తంభించడంతో ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రస్తుతం దుమ్ము, ధూళి లేకుండా ప్రత్యామ్నాయంగా నీటి ట్యాంకర్‌ను ఉపయోగిస్తామని జనాలకు తెలపడంతో శాంతించారు.

ఆలూరులోని జాతీయ రహదారిపై నిరసన చేపడుతున్న ప్రజలు

'సురక్ష' ద్వారా మెరుగైన సేవలు

- ఎంపిపి హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' ద్వారా గ్రామాల్లో ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి హేమలత మారయ్య, సర్పంచి నీలకంఠ, సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, వైసిపి కన్వీనర్ జూటూరు మారయ్య, ప్రభుత్వ వైద్యాధికారి జమీల్ అహ్మద్ తెలిపారు. గురువారం డేగలహాల్ గ్రామంలో సర్పంచి నీలకంఠ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి నరసింహులు, డాక్టర్ జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. ప్రజలందరికీ వైద్య చికిత్సలు అందిస్తూ కావాల్సిన మందులను పంపిణీ చేశారు. కర్నూలు గౌరీ గోపాల్ ఆస్పత్రి నుంచి వచ్చిన సమతా రెడ్డి, హర్షవర్ధన్, మనోజ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 300 మంది వరకు వైద్య చికిత్సలు అందించారని అధికారులు తెలిపారు. వైద్య చికిత్సలు, మెడిసిన్ అందించడం ద్వారా మహిళలు, పురుషులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని సర్పంచి నీలకంఠ తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. సిహెచ్‌ఒ వెంకటేశ్వర్లు, మహిళా సంరక్షకులు శాంతి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వంశీ, ఎఎన్ఎంలు సువర్ణ, పార్వతి పాల్గొన్నారు.

ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో సర్పంచి జయమ్మ ఆధ్వర్యంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను డిఎల్‌డిఒ నాగేశ్వరరావు పరిశీలించారు. డాక్టర్ రఘురాం రెడ్డి మాట్లాడుతూ... 345 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. జగనన్న సచివాలయ మండల కన్వీనర్ బసవరాజు, డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి, ఎంపిటిసి రాధాకృష్ణ, సైకాలజిస్ట్ గీతావాణి, మాధవి లత, డాక్టర్లు బాల కృష్ణారెడ్డి, ప్రణయ్, పంచాయతీ కార్యదర్శి నబి సాబ్, విఆర్‌ఒ గోవిందరాజులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ఫలితాలు

- ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జంగం బసవరాజు తెలిపారు. గురువారం ఆదోనిలోని మున్సిపల్ స్కూల్ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అలిం సిద్ధిఖీ, రవి చేతుల మీదుగా నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష మెటీరియల్స్ అందజేశారు. సీనియర్ నాయకులు దస్తగిరి, ఆనంద్, రమేష్ రావులు విద్యార్థులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు మాట్లాడారు. నాలుగేళ్ల పాటు సంవత్సరానికి రూ.12 వేలను మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అనుభవజ్ఞులు, విశేష ప్రతిభ గల ఉపాధ్యాయులైన మున్సిపల్ ఉపాధ్యాయుల ద్వారా తగిన విధంగా శిక్షణ పొంది ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. నాయకులు కోటన్న, సురేష్ కుమార్, ఆనంద్, చంద్రమౌళి, నూర్ ఉల్ హక్, మద్దయ్య, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్స్ ఇస్తున్న నాయకులు

ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన

ఆదోని : పట్టణంలోని సిటీ యూనియన్ బ్యాంకు ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించిందని ఐఎంఎ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ ఉషారావు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టివిలు, ఫోన్లు ఎక్కువగా చూడడం, కంటిలో చిన్న, చిన్న రుగ్మతలను నిర్లక్ష్యం చేయడం, సరైన పోషక ఆహారం తీసుకోకుండా ఉండడం తదితర కారణాల వల్ల కంటి జబ్బులు ఎక్కువ అవుతున్నాయన్నారు. కంటికి సంబంధించి జబ్బు మొదటి దశలో గుర్తించిన వెంటనే కంటి డాక్టర్‌కు చూపించుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ తరపున ఆర్‌సి.ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, ఆదోని అవోపా పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, సెక్రటరీ మిరియాల శ్రీధర్, సభ్యులు రఘు, ఈరన్న శెట్టి, మమతశ్రీ ఉన్నారు.

క్యూలో దర్శనానికి వెళ్తున్న భక్తులు

ఎల్లార్తిలో కానుకలు ఫుల్...

సౌకర్యాలు నిల్...

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని ఎల్లార్తి షేక్షావలీ, షాషావలీ దర్గాలో కానుకలు ఫుల్‌గా వస్తున్నా సౌకర్యాలు మాత్రం నిల్‌గా ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఉరుసు సందర్భంగా భక్తులు కానుకలు ఫుల్‌గా సమర్పించుకున్నా సౌకర్యాలను కల్పించడం లేదు. దర్గా వక్ఫ్ బోర్డు ఆధీనంలోకి వెళ్లినప్పటి నుంచి రూ.కోట్లలో ఆదాయం వస్తోంది. ఇక్కడ మౌలిక వసతులైన మహిళలకు మరుగుదొడ్లు, తాగునీటి వసతి, గదులు వంటివి ఏర్పాటు చేయడం లేదు. భక్తులు హుండీలో వేసిన కానుకల్లో 30 శాతం ఖర్చు పెట్టినా మెరుగైన వసతులు కల్పించవచ్చు. ఇక్కడ అలాంటి పరిస్థితి కనిపించకపోవడం బాధాకరం. మహిళలు బహిరంగ ప్రదేశాల్లోనే బహిర్భూమికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తాగునీటి సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధరలు కూడా ఏ దేవాలయంలో లేని విధంగా అధికంగా వసూలు చేస్తున్నట్లు భక్తులు వాపోతున్నారు.

ఉరుసు ఉత్సవాలు జరిగింది ఇలా

షేక్షావలీ, షాషావలీ తాత 361వ ఉరుసు ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గంధం, గురువారం ఉరుసు సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం నుంచే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోలుకోలేక మాజీ ఎంపిటిసి గిడ్డయ్య మృతి

ప్రజాశక్తి - దేవనకొండ

కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మండలంలోని పి.కోటకొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గిడ్డయ్య (43) గురువారం మృతి చెందారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు... మృతుడు గిడ్డయ్య తనకున్న 10 ఎకరాల పొలంలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలతో, తీవ్ర పరిస్థితుల నేపథ్యంలో పంటలు పండక రూ.8 లక్షలు అప్పులు చేశారు. అప్పులెలా తీర్చాలో తెలియక మనోవేదనతో ఈనెల 9న పురుగు మందు తాగారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

ముగిసిన టిడిపి నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఎమ్మిగనూరులో చేపట్టిన నిరాహార దీక్షలు గురువారం ముగిశాయి. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్‌లో చేపట్టిన నిరాహార దీక్షల్లో టిడిపి మాజీ కౌన్సిలర్ వాల్మీకి రామకృష్ణ నాయుడు, అబ్దుల్లా, లాలు సాహెబ్, గోవిందు, వీరేష్, వలీ, దేవమ్మ, పూల నాగవెనమ్మ, మునెమ్మ, నాగమ్మ, రంగమ్మ, పార్వతి మరో 120 మంది కూర్చున్నారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు సుందర్ రాజు మాట్లాడారు. టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిరాహార దీక్షలను ముగిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నిర్ణయం మేరకు భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు. టిడిపి నాయకులు ముగతి ఈరన్న గౌడ్, కొండయ్య చౌదరి, రామదాసు గౌడ్, మిఠాయి నరసింహులు, దయాసాగర్, వాల్మీకి శంకరయ్య, నేసే మల్లికార్జున, రంగస్వామి గౌడ్, దేశాయి నెట్‌వర్క్ అధినేత గురురాజా రావు దేశాయి, శాబీర్, మధుబాబు, సలీం, సలాం, మునీర్, సోగనూరు దస్తగిరి, కటారి రాజేంద్ర, ధామ నరసింహులు, మిన్నెల్లా, అంబేద్కర్, బచ్చాల రంగన్న, శిల్పి భాస్కర్, పార్లపల్లి మల్లికార్జున, భీమ రాయుడు, డీలర్ ఈరన్న, నాగేష్ ఆచారి, జయన్న, అంజి, ఎరుకల పరమేష్, వెంకటేష్, కృష్ణతేజ నాయుడు, మాబు, అల్తాఫ్, వడ్డే కృష్ణ, మురళీ రెడ్డి, కేశన్న, అయ్యాలప్ప, రంజిత్ నాయుడు, వెంకటేశ్వర రెడ్డి, రుద్రాక్షల రంగన్న, డ్రైవర్ ఈరన్న, హమాలీ ఉరుకుంద, సోడాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న టిడిపి కార్యకర్తలు

దీక్షలకు అండగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరులో చేపట్టిన నిరాహార దీక్షలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండలాలతో పాటు ఎమ్మిగనూరు పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో రాష్ట్ర కమిటీ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఆందోళనలు చేపడతామన్నారు.

IN THE COURT OF THE II- ADDITIONAL DISTRICT JUDGE... ADONI.
A.S.NO.16/2023

Between:-
U.Mareppa. ...Appellant
Vs
K.Sreenivasulu. ...Respondent

To
Sri. K. Sreenivasulu son of K. Narayanappa, D.No. 16-287, Panjarapuram, ALUR Road, Adoni, Kurnool Dist. Andhra Pradesh.

The above named appellant have filed the above appeal against the decree and judgment in O.S.No. 10/2022 on the file of the Honourable Principal Junior Civil Judge court, Adoni against you and the same is posted to 01-11-2023 for your appearance. You are hereby directed to appear in person or through pleader on the afore- said date at 10-30 A.M., failing which you will be set exparte.

Sd/-M.Uma kumar,
Advocate for Appellant

దేవనకొండ పోలీసు స్టేషన్‌ను పత్తికొండ సర్కిల్‌లోనే ఉంచాలి

- టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ పోలీసు స్టేషన్‌ను పత్తికొండ సర్కిల్‌లోనే ఉంచాలని, ఆలూరు సర్కిల్‌లోకి మార్చరాదని టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు ఆలూరు సర్కిల్ దాదాపు 60 నుంచి 70 కిలోమీటర్లు దూరం అవుతుందని తెలిపారు. దేవనకొండ మండల ప్రజలు ఆలూరు సర్కిల్‌కు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. దేవనకొండ మండలం డోన్ నియోజకవర్గంలో ఉన్నప్పుడు కూడా పత్తికొండ సర్కిల్‌లోనే ఉండేదని తెలిపారు. ఇప్పుడు కూడా పత్తికొండ సర్కిల్‌లోనే ఉంచాలని కోరారు. టిడిపి నాయకులు బడిగింజల రంగన్న, ఉచ్చీరప్ప, రామారావు నాయుడు, సర్పంచులు భాస్కర్, చిన్న రామప్ప, నాగరాజు గౌడ్, యూనిట్ ఇన్‌ఛార్జీలు రాజశేఖర్ గౌడ్, రాజగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

తుంగభద్ర తీరంలో అన్నదానం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని తుంగభద్ర నదీతీరంలో ఓ దాత రెండేళ్లకు పైగా ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తున్నారు. నదీతీరంలో శ్రీమఠం ఆధీనంలో ఉన్న చిన్న దుకాణంలో చిన్న వ్యాపారం చేస్తున్న మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన జంగం రవి స్వామి అన్నదానం చేస్తున్నారు. గత కరోనా సమయంలో కూడా దాతలతో కలిసి అన్నదానం చేసేవారు. ప్రస్తుతం ప్రతి గురువారం అన్నదానం చేస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. గురువారం వెజిటబుల్ పలావ్, పెరుగు పచ్చడి భక్తులకు అందజేశారు.

ఆకట్టుకున్న కళాజాతా

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గుండ్లకొండ గ్రామంలో నిర్వహించిన కళాజాతా ఆకట్టుకుంది. కళాజాతా బృందం సభ్యులు పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై ఇన్సూరెన్స్ గురించి, ఫిక్స్‌డ్ డిపాజిట్స్, పొదుపు ఖాతా, క్రాప్ లోన్స్ రెన్యువల్ గురించి వివరించారు. పొదుపు మహిళలు, ఫీల్డ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది, బీసీలు పాల్గొన్నారు.

భూకబ్జాలకు పాల్పడలేదు

- వైసిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, అక్షరశ్రీ రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో ఎమ్మెల్యే అండతో ఎవరూ భూకబ్జాలకు పాల్పడలేదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వైసిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, అక్షరశ్రీ రామకృష్ణారెడ్డి హితవు పలికారు. గురువారం 352 సర్వే నెంబర్ ఇంటి స్థలాల ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 32 ఏళ్లుగా 352 సర్వే నెంబర్ వివరాలను, కొనుగోలు చేసిన పత్రాలను, జరిగిన అక్రమాలు బినామీ రిజిస్ట్రేషన్లు, ఒక్కో ప్లాటును రెండు, మూడుసార్లు అమ్మిన వివరాలను వెల్లడించారు. 352 సర్వే నెంబర్లు హక్కుదారుల నుంచి కొనుగోలు చేయకుండానే దత్తాత్రేయ అనే వ్యక్తి వచ్చి స్థలాన్ని కొనుగోలు చేశానని, న్యాయం చేయకపోతే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారని తెలిపారు. దీనిపై విచారిస్తే నకిలీ మనిషితో రిజిస్టర్ చేయించుకుని బెదిరిస్తున్నారని, అతనిపైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. 352 సర్వేనెంబర్‌లో హమీద్ అనే వ్యక్తి చంద్రమ్మ అనే మహిళ ద్వారా రెండెకరాల భూమిని కొనుగోలు చేసి ప్లాట్ వేసి 1991లో 73 మందికి విక్రయించారని తెలిపారు. మొదట 73 మందికి ప్లాట్లు అమ్మిన హమీద్ మరోసారి 80 మందికి ప్లాట్లు అమ్ముకుని డబుల్ రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. మరోపక్క ఆబిద్ అనే వ్యక్తి 4.24 ఎకరాలను చంద్రమ్మ ద్వారా అగ్రిమెంట్ చేయించుకుని 187 మందికి ప్లాట్లు విక్రయించారని తెలిపారు. 2016లో హర్ష అనే వ్యక్తి ఇదే భూమిపై మళ్లీ ప్లాట్లు వేసి అమ్ముకున్నారని చెప్పారు. మళ్లీ 2019లో ఎరుకల సూరి అనే వ్యక్తి హమీద్ నుంచి 60 సెంట్ల భూమిని కొనుగోలు చేసి ప్లాట్లు అమ్ముకున్నారని వివరించారు. మొత్తం నాలుగు ఎకరాల భూమిలో 421 మంది బాధితుల ప్లాట్లు ఉన్నాయని, వీరందరూ న్యాయం చేయాలని 2019లో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిని ఆశ్రయించారని తెలిపారు. ఆయన ఎన్నికల అనంతరం ఈ సమస్యను సిసిఎల్ఎ దృష్టికి తీసుకెళ్లి పూర్తి వివరాలను తెచ్చి బాధితులకు న్యాయం చేసే విధంగా ఒక్కో ప్లాటును రూ.1.60 లక్షలు చెల్లించే విధంగా ఒప్పందం కుదిరిచ్చి తమ ద్వారా చెల్లించారన్నారు. రిజిస్ట్రేషన్ ఆలస్యం కావడంతో డబ్బులు చెల్లించడం ఆలస్యమైందని, అంతే తప్ప తామెవరికీ డబ్బులు ఇవ్వకుండా అన్యాయం చేయలేదని తెలిపారు. రెండు రోజుల క్రితం వచ్చిన దత్తాత్రేయ అనే వ్యక్తి 2015 హమీద్ అనే పేరు ఉన్న వ్యక్తిని అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం రేకుకుంట గ్రామం నుంచి తీసుకొచ్చారని చెప్పారు. అదే రోజు ఆధార్ కార్డు నమోదు చేయించి ఎస్ఐఎ కాపీ ద్వారా ఆదోనిలో కాకుండా ఎమ్మిగనూరులో ఈ 352 భూమిలో 50 సెంట్ల స్థలాన్ని రిజిస్టర్ చేయించుకున్నారని తెలిపారు. కుట్రపూరితంగానే దత్తాత్రేయను ఈ సర్వే నెంబర్లలోకి తెచ్చారని చెప్పారు. తాము పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని, న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఒక ప్లాట్‌ను కొనుగోలు చేసిన ఇద్దరు, ముగ్గురు బాధితులకు ధరలపై 82 నుంచి 85 శాతం వరకు ధర కట్టించినట్లు చెప్పారు. ఇందులో ఎవరికీ అన్యాయం జరగలేదని, అనవసరంగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిపైనా, ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్ రెడ్డిపైనా ఆరోపణలు చేయడం మానుకోవాలని తెలిపారు. సంబంధం లేని ఒక వ్యక్తి వచ్చి న్యాయం చేయాలని ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే దానిని వైసిపిపై, నాయకులపై వేయడం తగదన్నారు. 352 సర్వే నెంబర్ భూమిలో ప్లాట్లు వేసి అమ్మకాలు చేసిన హమీద్ మాట్లాడుతూ... తాను దత్తాత్రేయ అనే వ్యక్తికి ఎలాంటి భూమీ అమ్మలేదని, తన అవసరాల నిమిత్తం డబుల్ రిజిస్ట్రేషన్ చేయించానని తెలిపారు.

భూమికి సంబంధించిన ఆధారాలు చూపుతున్న వెంకటేశ్వర రెడ్డి

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.ఎస్.నెంబర్ 967/2022

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు
Earlier Called as
రాయలసీమ గ్రామీణ బ్యాంకు Rep-by its
ఆఫీసర్ అడ్వాన్సెస్, నన్నూరు బ్రాంచ్,
నన్నూరు గ్రామం, ఓర్వకల్లు మండలం,
కర్నూలు జిల్లా. ...వాది

ఎదురి

బొమ్మన మల్లేశ్వర్ రెడ్డి వగైరా. ...ప్రతివాదులు

ఒకటవ ప్రతివాదికి దావా సమన్లు

బొమ్మన మల్లేశ్వర్ రెడ్డి తండ్రి మధుసూదన్ రెడ్డి
R/o ఉప్పలపాడు గ్రామం, ఓర్వకల్లు మండలం,
కర్నూలు జిల్లా.

పై నెంబర్ దావాలో వాది ప్రతివాదిల నుండి దావా మొత్తము రూ.3,05,538/- ఇందు పైన ముందు వడ్డీ, మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో 1వ ప్రతివాది అయిన నీకు అక్షేపణ ఉన్న 30/10/2023వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తరువు మేరకు

శ్రీమతి ఎస్.విజయలక్ష్మి,
వాదిపరం అడ్వకేట్, కర్నూలు.

శ్రీమఠంలో భక్తుల కోలాహలం...

- ఘనంగా రాఘవేంద్రుని స్వర్ణ పల్లకోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో భక్తుల కోలాహలం నెలకొంది. గురువారం రాఘవేంద్రుని దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మంత్రాలయం చేరుకున్న భక్తులు గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించారు. స్వర్ణ పల్లకి సేవ చేయించిన భక్తుల సమక్షంలో మంగళవారం ఇచ్చారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణపల్లకిలో ఉంచి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శ్రీమఠం ప్రాకారంలో వైభవంగా ఊరేగించారు.

గజవాహనంపై ఊరేగిన రాఘవేంద్రులు

శ్రీమఠంలో రాఘవేంద్రులు గజ వాహనంపై కొయ్య, రజత, స్వర్ణ, నవరత్న స్వర్ణ రథోత్సవాలపై ఊరేగి భక్తులకు కనువిందు కలిగించారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయానికి వచ్చిన భక్తులు వివిధ రథోత్సవాల సేవలను చేయించారు. భక్తుల సమక్షంలో ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయులను గజ వాహనంపై కొయ్య, రజత, స్వర్ణ, నవరత్న రథోత్సవాలపై ఉంచి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో భక్తుల సందోహం మధ్య వైభవంగా ఊరేగించారు.

స్వర్ణ పల్లకోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆఫీస్ సబార్డినెట్‌గానే విధులు నిర్వహించాలి

- డిపిహెచ్‌అండ్‌ఎఫ్‌ఎం

ప్రజాశక్తి-ఆలూరు

రాష్ట్రంలోని పిహెచ్‌సిలలో 4వ తరగతి ఉద్యోగులైన ఆఫీస్ సబార్డినెట్‌గా మాత్రమే విధులు నిర్వహించాలని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ వి.రామిరెడ్డి ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఆలూరు తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు డి.రంగస్వామి, కె.రామకృష్ణ మాట్లాడారు. పిహెచ్‌సిలలో ఆఫీస్ సబార్డినెట్ వారిని ఎస్‌ఎడబ్ల్యుగా పని చేయమంటున్నారని ఏప్రిల్‌లో రాష్ట్ర 4వ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మల్లేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు మద్దిలేటితో కలిసి డైరెక్టర్ రామిరెడ్డికి విన్నవించినట్లు తెలిపారు. ఆ ఉత్తర్వుల కోసం కృషి చేసి విజయం సాధించిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మల్లేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు మద్దిలేటికి ఆలూరు తాలూకా సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థిని

ప్రజాశక్తి - కౌతాళం

పట్టణంలోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని వై.మంజు భార్గవి జిల్లాస్థాయి లాంగ్ జంప్ అండర్-17 విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. గురువారం డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో డిఇఒ రంగారెడ్డి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, మానసిక, శారీరక ఉల్లాసం కోసం పోటీల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతిభ హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష మాట్లాడుతూ... విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యాభివృద్ధితో పాటు శారీరక, మానసిక ఉల్లాసం కోసం పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్, పేరెంట్ సోమిరెడ్డి, పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థి

KURNOOL MUNICIPAL CORPORATION
e-Procurement Notice

Tender Notice No.47-1/General Funds/EE&SE/Knl/23-24, dt.12-10-2023 (3 days Short Tender) **& Tender Notice No.47-2 to 47-3/General Funds/EE&SE/Knl/23-24, dt.12-10-2023** (7 days Short Tender)

Name of the Scheme	General Funds (3 days Short Tender)	General Funds (7 days Short Tender)
No of works	01	02
Bid document download starting date	13/10/2023 at 5:30 P.M	16/10/2023 at 5:30 P.M
Bid document download end date	18/10/2023 at 4:00 P.M	25/10/2023 at 4:00 P.M
Last Date & Time for receipt of Bids	18/10/2023 at 5:00 P.M	25/10/2023 at 5:00 P.M
Commercial Bid Opening Date	18/10/2023 at 5:30 P.M	25/10/2023 at 5:30 P.M

Further details can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 9849908470.

Sd/- A.Bhargav Teja, I.A.S.,
Commissioner,
Kurnool Municipal Coroporation,
Kurnool.

జగనన్న లేఅవుట్ కాలనీ ముఖద్వారం వద్ద జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే తదితరులు

ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలి

- రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి
- 'వ్యవసాయ రంగ పరిస్థితులు-ప్రత్యామ్నాయ విధానాలు' సదస్సులో తీర్మానం
- 15 తీర్మానాలకు ఆమోదం

అభివాదం చేస్తున్న వామపక్ష పార్టీల రైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/కార్పొరేషన్

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని 'వ్యవసాయ రంగ పరిస్థితులు-ప్రత్యామ్నాయ విధానాలు' అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సదస్సులో తీర్మానించారు. మొత్తం 15 తీర్మానాలకు ఆమోదం తెలిపారు. సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. విధాన పత్రాన్ని, తీర్మానాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి ప్రవేశపెట్టగా సదస్సులో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి

రాబోయే కాలంలో రైతుల భవిష్యత్తు కోసం సమరశీల ఉద్యమాలకు రైతులు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ పోరాటాల ఫలితంగానే రైతులకు రాయితీలు వచ్చాయన్నారు. రాష్ట్రంలోని 679 మండలాల్లో 300 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని కాపాడే దిశగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. పంట నష్టాన్ని గుర్తించి గ్రామ యూనిట్‌గా కరువు సాయం ప్రకటించాలన్నారు. మెట్ట ప్రాంత రైతులను ఆదుకునేందుకు ప్రాజెక్టులు కట్టడమే మార్గమన్నారు. గుర్తించిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాజెక్టుల కోసం ఏటా బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని, వ్యవసాయం గిట్టుబాటు కావడం కోసం స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. మద్దతు ధర కోసం చట్టం చేయాలని, సమగ్ర పంటల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ ఎత్తేయడానికే స్మార్ట్ మీటర్ల కుట్ర అని, ఆ విధానాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు.

రైతుల రత్నాలు లేవు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

నవరత్నాల్లో రైతుల రత్నాలు లేవని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన పార్టీలన్నీ జైలు, బెయిల్ గురించి మాట్లాడుతున్నాయని, ఒక్క నాయకుడు కూడా వ్యవసాయం గురించి మాట్లాడటం లేదని అన్నారు. రైతుకు వ్యవసాయం పట్ల విశ్వాసం తగ్గిపోయిందని, ఫలితంగా ధాన్యం కొరత ఏర్పడుతుందని చెప్పారు. ఐదేళ్లలో ఎప్పుడూ లేనంత తక్కువగా సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించారని, కేటాయించిన దాంట్లో 56 శాతమే ఖర్చు చేశామని జలవనరుల శాఖ మంత్రే అసెంబ్లీలో చెప్పారని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన సాగునీరు అందించే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వాలు సంపన్నులకు ఉపయోగపడే విధానాలు తప్ప పేదలకు ఉపయోగపడే విధానాలు పాటించడం లేదన్నారు. వాస్తవాల గురించి మాట్లాడకుండా మోడీ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలోని మూడు పార్టీలూ మోడీకే సేవ చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు మొత్తం మోడీ చుట్టూ తిరుగుతున్నాయని, ఆ రాజకీయాలను ప్రజా సమస్యల వైపు మళ్లించేందుకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నవంబర్ 7న విజయవాడలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని, ఢిల్లీ నుండి గ్రామస్థాయి వరకు మిగతా రంగాల కన్నా ఎక్కువ కష్టాల్లో ఉన్నది వ్యవసాయ రంగమేనని చెప్పారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నరసింహులు మాట్లాడుతూ స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి ఆహార కొరత లేకుండా చేయాలని సూచించారు. కర్నూలు, అనంతపురం జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని కోరారు. సదస్సులో నంద్యాల జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఎ.రాజశేఖర్, అనంతపురం జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, కర్నూలు జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటేశులు, జి.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బి.రామాంజినేయులు, పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ పాల్గొన్నారు.

తీర్మానాలు ఇలా...

- వ్యవసాయ రంగం అభివృద్ధికి కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలి. వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్ణీత కాల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేయాలి. కృష్ణానది జలాల పంపిణీపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్‌ను రద్దు చేయాలి.
- రైతులు పండించిన అన్ని పంటలకు పెట్టుబడిపై 50 శాతం ఆదాయం వచ్చేలా మద్ధతు ధరలు నిర్ణయించి అమలు చేయాలి. ధాన్యానికి క్వింటాలు కనీస మద్దతు ధర రూ.2810 అమలు చేయాలి.
- రైతులు, కౌలు రైతులకు రూ.2 లక్షల వరకు అన్ని రకాల బ్యాంకుల రుణాలు మాఫీ చేయాలి. కేరళ తరహాలో రాష్ట్రంలో రైతు రుణ విమోచన చట్టం తీసుకురావాలి.
- రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు రూ.2 లక్షల వరకు సున్నా వడ్డీకి, రూ.5 లక్షల వరకు పావలావడ్డీకి బ్యాంకు రుణాలు ఇవ్వాలి.
- రైతు భరోసా రూ 13,500 స్థానంలో ఎకరాకు రూ. 10 వేల చొప్పున 10 ఎకరాల వరకు రైతులకు, కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలి.
- అన్ని పంటలకు సమగ్ర పంటల బీమా అమలు చేయాలి. ప్రైవేటు కార్పొరేట్ కంపెనీల లాభాల కొరకు ఉద్దేశించబడిన ప్రధాన మంత్రి ఫసల్ బీమాను తిరస్కరించాలి.
- పోలవరం ముంపు బాధితులకు పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించి, పోలవరం నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలి.
- వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును ఎత్తి వేసే విద్యుత్ రంగ సంస్కరణలు విరమించుకోవాలి.
- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటుచేయాలి. పండ్ల తోటల రైతులకు గతంలో లాగా డ్రిప్, తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు సబ్సిడీతో ఇవ్వాలి.
- పాల రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇవ్వాలి. రాష్ట్రంలో సహకార పాలడైరీలను అమూల్ నుండి కాపాడాలి.
- మూతపడిన సహకార చక్కెర పరిశ్రమలను, సహకార పాల డైరీలను పునరుద్ధరించాలి.
- ప్రభుత్వ అవసరాలకు భూసేకరణ సందర్భంగా 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలి. పరిహారం ఇచ్చి, పునరావాసం కల్పించిన తరువాతనే భూమిలో ప్రవేశించి నిర్మాణం చేపట్టాలి.
- విద్యుత్ సవరణ బిల్లు 2022ను వెనక్కు తీసుకోవాలి.

స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లుర్పిస్తున్న నాయకులు

తీర్మానాలు ప్రవేశపెడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి

జిల్లాలో 44 వేల గృహాలు మంజూరు

- జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి
- నందికొట్కూరులోని జగనన్న లేఔట్‌లో గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి - నందికొట్కూర్ టౌన్

జగనన్న లేఅవుట్ కాలనీల్లో నిరుపేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 44 వేల గృహాలు మంజూరు చేశామని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిరుపేదలందరికీ ఇళ్ల పథకం కింద ప్రతి పేదవాడికి గూడు కల్పించాలన్న ప్రధాన నేపథ్యంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లను పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం సామర్లకోటలో వైఎస్సార్ జగనన్న హౌసింగ్ కాలనీ లేఔట్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నందికొట్కూరు పట్టణం పగిడ్యాల రోడ్‌లోని వైఎస్సార్ జగనన్న కాలనీ లేఔట్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లైవ్ ద్వారా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ రబ్బాని, హౌసింగ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రమాదేవి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ అబ్దుల్ సుకూర్మియా, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రహత్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య తదితర అధికారులు పాల్గొని వీక్షించారు. గృహ ప్రవేశాలు ప్రారంభించిన అనంతరం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వైఎస్ జగనన్న లేఔట్లు, సొంత స్థలాలు కలిగిన 44 వేల మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు దాదాపు 30 వేల గృహాలు లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారని చెప్పారు. నందికొట్కూరు మున్సిపాలిటీకి జగనన్న లేఔట్‌లో 526 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 209 పూర్తి చేసుకొన్న వాటికి గృహ ప్రవేశాలు ప్రారంభించామన్నారు. మిగిలిన గృహాలు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాయాలు, తాగునీటి సరఫరా, విద్యుద్దీకరణ, రహదారుల నిర్మాణానికి కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా నిత్యవసర వస్తువుల సరకులను కూడా ఇక్కడే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పారిశుధ్య చర్యలపై దృష్టి పెట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గతంలో ఏ విధంగా సంక్షేమ పథకాలు పొందుతున్నారో అదే రీతిలో ఈ కాలనీలో కూడా సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నంద్యాల ఎంపీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తిండి, కూడు, గుడ్డ అత్యవసరమని, ఇందులో భాగంగానే ప్రతి నిరుపేద కుటుంబానికి గృహాన్ని నిర్మించి ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమన్నారు. నందికొట్కూరు నియోజక వర్గంలోని జగనన్న లేఔట్‌లో 209 మంది గృహాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గృహ నిర్మాణాలే కాకుండా విద్య, వైద్య ఇతర సంక్షేమ రంగాలకు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపీట వేశారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే తదితరులు

హుండీలో భక్తులు చెల్లించుకున్న కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

మల్లన్న హుండీ కానుకలు లెక్కింపు

- 28 రోజుల్లో రూ. 3.17 కోట్లు ఆదాయం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు, పరివార ఆలయాల్లో గడిచిన 28 రోజులలో భక్తులు హుండీలలో చెల్లించుకున్న కానుకలను గురువారం కళ్యాణ మండపంలో ఇఒ పెద్దిరాజు ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ లెక్కింపులో నగదు రూ. 3 కోట్ల 17 లక్షల 50 వేల 290 నగదు లభించింది. వీటితోపాటు బంగారం 108 గ్రాములు 300 మిల్లీగ్రాములు, వెండి 6 కేజీల 340 గ్రాములు లభించాయి. విదేశీ కరెన్సీలు యూఎస్‌ఏ డాలర్లు 243, ఆస్ట్రేలియా డాలర్లు 450, కెనడా డాలర్లు 40, యూఏఈ దిరహంస 15, సింగపూర్ డాలర్లు 6, యూరోస్ 5 హుండీలలో లభించాయి. ఈ హుండీ లెక్కింపు పటిష్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య సిసి కెమెరాల నిఘాలో జరిగింది. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వేగంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంతోపాటు నియోజకవర్గంలో అభివద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో రూ. 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను మున్సిపల్ చైర్మన్ మాబున్ని సా, కౌన్సిలర్ సమ్మద్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని 3వ వార్డు ఓల్డ్ టౌన్‌లో ఎంతోకాలంగా ప్రజలు రోడ్ల సమస్యతో ఇబ్బంది పడేవారని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సిసి రోడ్లు వేయించి సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావళి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ కలాం భాష, ఆరిఫ్ నాయక్, తబ్రీజ్, శాదిక్ భాష , కోఆప్షన్ సభ్యులు సలాం ముల్ల, వైసిపి నాయకులు గోపాల్, దండే సుధాకర్, దండ శ్రీను, అమీర్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి సదస్సుకు బీమా ఏజెంట్ త్రినాథ్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : జీవిత బీమా సంస్థ కార్యాలయానికి చెందిన ఆళ్లగడ్డ బీమా ఏజెంట్ త్రినాథ్ చౌదరి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎండిఆర్టి అవార్డుకు గురువారం అర్హత సాధించారు. విదేశాలలో జరగనున్న సదస్సుకు ఏజెంట్ మన్నే త్రినాథ్ చౌదరి ఎంపికయ్యారు. ఈ అవార్డు సాధించేందుకు సహకరించిన ఎల్‌ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ ధరావత్ దేవా కృషిని పలువురు ఉన్నత అధికారులు ప్రశంసించారు. గురువారం ఎల్‌ఐసి కార్యాలయంలో జరిగిన ఏజెంట్ల సమావేశంలో ప్రతిసంవత్సరం ఈ అవార్డును సాధిస్తున్న మన్నే త్రినాథ్ చౌదరిని బ్రాంచ్ మేనేజర్ సాకే శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఏజెంట్ల బృందం నాయకులు పల్లె మల్లికార్జున్ రెడ్డి, నూక ప్రతాపరెడ్డి, మాబు షరీఫ్, శ్రీనివాసులు, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేసింది

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వేగవంతంగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, రాష్ట్రానికి తలమానికంగా మణిపూసలా ఉన్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను విస్మరించిందని అన్నారు. ముఖ్యంగా ప్రత్యేక హెూదా రాష్ట్రానికి 15 ఏళ్లు ఇస్తామని చెప్పి కేవలం నీళ్ళు, మట్టి ఇచ్చి మాట తప్పిందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక నిధులు ఇస్తామని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని చెప్పారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వడం లేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ, కర్నూల్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లాంటి విభజన చట్టంలోని అంశాలను నెరవేర్చడం లేదని చెప్పారు. రాష్టానికి ఇవ్వాల్సిన జిఎస్టి వాటాను పూర్తిగా ఇవ్వకుండా రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుందని అన్నారు. బిజెపి మతోన్మాదంతో కులమత ప్రాంతాలను విభజించి తగాదాలు సృష్టిస్తుందని తెలిపారు. కేంద్రం చెప్పింది వినకపోయినా, చేసేది ఆచరించకపోయినా దేశద్రోహులే అంటూ మాట్లాడడం దుర్మార్గమని, బిజెపి విధానాలపై ఎవరైనా ప్రశ్నిస్తే ఈడి, సిబిఐ లాంటి వాటిని అడ్డుపెట్టుకుని కేసులు బనాయిస్తుందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. విద్యుత్ డిస్కములను ప్రైవేటుపరం చేయడం ద్వారా విద్యుత్ చార్జీలను ప్రజలపై మరింత భారం వేసుకోండని యదేచ్ఛగా ప్రవేట్ సంస్థలకు అప్పగించడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని అన్నారు. ఈ విధానాలపై వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మాట్లాడకుండా బిజెపికి భజన చేస్తున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. బిజెపి అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ ,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్తామని, ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. బిజెపి మతోన్మాదాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, రాష్ట్ర అభివృద్ధి కోసం సిపిఎం రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తుందని చెప్పారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సీనియర్ నాయకులు తోట మద్దులు, బి.శంకరయ్య, పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

నీటిని పొదుపుగా వాడుకోవాలి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ప్రతి జీవికి నీరు అవసరమని, వర్షపు నీరు నిలువ చేసుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని అధ్యాపకులు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శాలి సాహెబ్, ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు లక్ష్మీదేవి మాట్లాడారు. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ వినియోగం తగ్గించాలని, తృణధాన్యాల వినియోగం పెంచాలన్నారు. ఆహారం వృధా చేయకుండా మిగిలిన ఆహారాన్ని బీదవారికి అందించాలని తెలిపారు. కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి : మాండ్ర

ప్రజాశక్తి - పగిడ్యాల

గ్రామాలలోని వార్డు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి పోలింగ్ బూత్ కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం పగిడ్యాలలో టిడిపి నాయకుడు పుల్యాల రాజశేఖర్ రెడ్డి నివాసంలో కుటుంబ సాధికార సారథులు కార్యక్రమంలో భాగంగా టిడిపి మండల బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఏ పథకాలు అందిస్తుంది, దాని వలన కుటుంబంలో ఎంతమందికి మంచి జరుగుతుందో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాక రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించాలన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ, బాబు ష్యూరిటీ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో నిర్వహించా లన్నారు. టిడిపి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయ సూర్య, పుల్యాల రాజశేఖర్ రెడ్డి, వాసు రెడ్డి, దామోదర్ రెడ్డి, సిరి గౌడ్, రామిరెడ్డి, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పగడం శేఖర్, చిన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న షేక్షావలి రెడ్డి

జిల్లాస్థాయి క్విజ్ ,డ్రాయింగ్ పోటీల్లో గురురాజా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల : జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారాని స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో ప్రథమ బహుమతి, పారితోషకాన్ని సాధించిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి అభినందించారు. నంది విజ్ఞాన కేంద్రం వారు నిర్వహించిన జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో సి.నాగమనోజ్ ప్రథమ స్థానం, సీనియర్ విభాగంలో డి సుబ్బారాయుడు ద్వితీయ స్థానం సాధించారని, విద్యార్థుల విజయాలకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

బాబు విడుదలయ్యే వరకూ పోరాటం : టిడిపి

ప్రజాశక్తి - బనగానపల్లె : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల అయ్యేంతవరకు పోరాటం ఆగదని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి గారి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఓల్డ్ రైస్ మిల్ ప్రాంతంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ బాబుకు అండగా నిలవాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండలం పెద్దవెంతుర్ల గ్రామంలో టిడిపి నాయకులు చెన్నారెడ్డి ద్వారక నాథ రెడ్డి, ఆది నారాయణ, కొండారెడ్డి చిన్నసుబ్బారెడ్డి, రామాంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శంకర నాయుడు, లేపాక్షి రెడ్డి, గోవర్ధన్ యాదవ్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సింగం భరత్ రెడ్డి

గజ్జల.. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

- సింగం భరత్ రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ఊరుకునేది లేదని బిజెపి నాయకులు సింగం భరత్ రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ భూమా కిషోర్ రెడ్డి గ్రామ స్థాయి నుండి తాలూకా స్థాయి వరకు ఆళ్లగడ్డలో బిజెపిని బలోపేతం చేశారన్నారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను చెప్పడం తప్పుగా అనిపించిందా అని ప్రశ్నించారు. గజ్జల రాఘవేంద్రారెడ్డి స్థాయి ఏమిటో అందరికి తెలుసన్నారు. స్థాయి తెలుసుకుని మాట్లాడాలన్నారు. కరోనాలో ఇసుక మాఫియా చేసి నీవు తప్ప ఎవరు బాగుపడలేదని ఆరోపించారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడి ఆళ్లగడ్డను ఫ్యాక్షన్ దిశగా తీసుకెళ్లేలా చేస్తున్నావన్నారు. నాయకులు, కార్యకర్తలు పద్ధతిగా మాట్లాడే విధంగా చూడాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అన్నెం ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మా నాయకుడు భూమా కిషోర్ రెడ్డి వరకు ఎందుకని, ఎంపిటిసికి రాజీనామా చేస్తే తానే పోటీకి సిద్ధమన్నారు. సమావేశంలో నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో విజ్ఞాన కేంద్రం

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు దసరా సెలవుల్లో విజ్ఞాన కేంద్రం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి రాఘవరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఈ నెల 14 నుండి 24వ తేదీ వరకుఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతిరోజు ఉంటుందన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని దసరా సెలవులలో గ్రంథాలయంలో గడిపి అవసరమైన విజ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు.

దసరా ఉత్సవాలకు కర్నూలు జిల్లా ఉన్నతాధికారులకు ఆహ్వానం

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైల క్షేత్రంలో ఈ నెల 15 నుండి 24 వరకు జరిగే దసరా మహోత్సవాలకు కర్నూలు జిల్లా ఉన్నతాధికారులను ఆహ్వానించారు. శ్రీశైలం ఇఒ డి. పెద్దిరాజు ఆదేశాల మేరకు గురువారం దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి ఐఎన్‌వి మోహన్ కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన, జిల్లా న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు, కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్, జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్, ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి తేజసాయి, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు తదితరులను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి వేద

ఆహ్వానిస్తున్న సహాయ కార్యనిర్వహణాధికారి

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయండి
- మధ్య దళారుల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలి - ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - రుద్రవరం

ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, చాగలమర్రి మండలాల్లో రైతులు పండించిన మొక్కజొన్న పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని మహాదేవపురం, కోటకొండ, కె,కొత్తూరు, ఎల్లా వత్తల్ల, శ్రీరంగాపురం, పెద్ద కంబలూరు, అప్పనపల్లె గ్రామాల్లో మొక్కజొన్న ధాన్యం ఆరబెట్టిన కల్లాల వద్దకు ఆయన వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న వేసినప్పటి నుండి మొలక దశలో అధిక వర్షాలు కురిశాయని, కంకి దశలో సరైన వర్షాలు కురవలేదన్నారు. ఎకరాకు సుమారు 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని, దిగుబడి మాత్రం 15 నుంచి 20 క్వింటాళ్ల లోపు మాత్రమే వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారస్తులు కల్లాల వద్దకు వచ్చి క్వింటా కేవలం 1900 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, డబ్బులు కూడా వారం పది రోజుల తర్వాత ఇస్తామంటున్నారని చెప్పారు. ఎండ ఉందని రోడ్ల వెంట గింజలు ఆరబోస్తే సాయంత్రం ఒక్కసారిగా మేఘాలు విపరీతంగా వచ్చి కొంత మేర వర్షం కురిసి గింజలు తడిసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎప్పుడు వర్షం వస్తుందో గింజలు తడిసిపోతాయోనన్న ఆందోళనలో రైతులు ఉన్నారని చెప్పారు. ఇప్పటి వరకు ఏ అధికారులు రైతుల వద్దకు వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పంట కొనుగోలు చేస్తామని చెప్పడం లేదన్నారు. ఆర్‌బికె కేంద్రాల్లో పంట నమోదు చేసుకున్నా కొనుగోలు చేసేందుకు వ్యవసాయ అధికారులు ఇప్పటివరకు రాలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గతంలో మొక్కజొన్న కొనుగోలుకు క్వింటాకు 1960 నుండి 2090 రూపాయలను మద్దతు ధరగా ప్రకటించినా అమలు మాత్రం శూన్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ప్రకటించిన మద్దతు ధర అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంటనే జోక్యం చేసుకొని తక్షణమే రుద్రవరంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మండలంలోని రైతులందరి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్య దళారుల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడాలన్నారు. మద్దతు ధర అమలు కోసం రైతులందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వం ద్వారా సాధించుకునేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ నెల 13న మార్క్‌ఫెడ్ మేనేజర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని, రైతులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మొక్కజొన్న ధాన్యంను పరిశీలిస్తున్న టి.రామచంద్రుడు

నష్టపరిహారం ఇచ్చిన తరువాతే పనులు చేపట్టాలి

- టిడిపి డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

మండలంలోని బూరుగుల గ్రామంలో బైపాస్ రోడ్డు కట్టింగ్‌లో ఇళ్లు కోల్పోయే వారికి నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే పనులు మొదలు పెట్టాలని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బురుగుల గ్రామంలో రోడ్డు కట్టింగ్ అయ్యే ప్రాంతాన్ని ఆయన రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, నాయకులతో కలసి సందర్శించారు. అనంతరం బాధితులతో కలిసి గ్రామంలో రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డు రాచర్ల గ్రామం నుండి బురుగుల గ్రామం మీదుగా వేస్తున్న బైపాస్ రోడ్డు ప్రజలకు ఇబ్బంది కాకుండా గ్రామం బయట వెళ్ళే విధంగా వేయాలన్నారు. తప్పని సరిగా బురుగుల గ్రామంలో నుండే వేస్తే 74 ఇళ్ళు కోల్పోతారని, కుటుంబాలు రోడ్డున పడకుండా తప్పని సరిగా వారికి నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హేమంత్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, వెంకటరాముడు, గంగరాజు యాదవ్, సూర్యప్రకాష్ రెడ్డి, ఓబులరాజు, రాంమోహన్ యాదవ్, గండికోట రామ సుబ్బయ్య, మెట్టుపల్లె సుదర్శన్, క్రిష్ణయ్య, కుమ్మరి సుధాకర్, రామేశ్వరరెడ్డి, కౌలుపల్లె శివారెడ్డి, కోదండరామయ్య, ఉపాధ్యక్షులు సురేంద్ర చౌదరి, శ్రీరాములు, లాల్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, శ్రీరాములు, కాంతారావు, వినయ్ చౌదరి, వేంకటేష్ చౌదరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

నందికొట్కూరు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

- జెసి, ఎమ్మెల్యేకు సిపిఎం వినతి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నందికొట్కూరు మున్సిపాలిటీ కొణిదెల రోడ్డులో జగనన్న కాలనీ ప్రారంభానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఆర్థర్‌లు వచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, నాయకులు కె భాస్కర్ రెడ్డి, పి ఫకీర్ సాహెబ్, టి గోపాలకృష్ణ, టి ఓబులేష్, కే మద్దిలేటి, కే ఆంజనేయులు, నాగన్న తదితరులు వారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీలో కర్నూలు రోడ్ బిఆర్ఆర్ నగర్ కాలనీలో గత 15 సంవత్సరాల నుండి నివాసం ఉన్న పేదలకు ఇళ్లపట్టాలిచ్చి పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని, కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సాయిబాబాపేటలో విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నారని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. నాగటూరు, తాటిపాడు ఎత్తిపోతల పథకాలు ఫేస్-1, 2 ద్వారా పైప్‌లైన్ వేసి తొట్టిలు ఏర్పాటు చేశారని, కానీ సక్రమంగా పంట పొలాలకు నీరు అందకపోవడం వల్ల ఖరీఫ్‌లో వేసిన మొక్కజొన్న, పత్తి తదితర పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా, నందికొట్కూరును కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. మల్యాల హంద్రీనీవా ద్వారా మిడుతూరు మండలానికి సాగునీరు అందించాలన్నారు. అలగనూరు రిజర్వాయర్ గండిని వెంటనే మరమ్మత్తులు చేసి కట్ట నిర్మించాలని తెలిపారు. తంగడంచ ఎస్ ఎస్ ఫారం ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో స్థానిక యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రస్తుతం నిర్మించిన జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. 340-సి నేషనల్ హైవే రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. మిడుతూరు మండల కేంద్రంలో 1996లో దళితులకు 40 కుటుంబాలకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని వారికి ఇంతవరకు భూములు చూపలేదన్నారు. బంగ్లా మండలం పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విస్తరణ పనుల వల్ల సర్వం కోల్పోయిన చాబోలు గ్రామస్తులను ఆదుకునేందుకు జూపాడుబంగ్లా మండల కేంద్రంలో పునరావాసం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బాలయ్య, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

జెసి, ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

సర్టిఫికెట్లను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ఉపాధి అవకాశాలు పొందాలి : చైర్మన్

ప్రజాశక్తి-డోన్ : ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉపాధి అవకాశాలను పొందాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. గురువారం డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ హాజరయ్యారు. అనంతరం వివిధ వృత్తులకు సంబంధించి విద్యా భ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాన్వకేషన్ సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకుని ఉజ్వల భవిష్యత్తును కొనసాగించాలన్నారు. రేపు జరగబోయే జాబ్ మేళాలో విద్యా ర్థులు పాల్గొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, పిఓ సూర్య శేఖర్ రెడ్డి, టిఓ ధర్మాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లారీ క్లీనర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - ప్యాపిలి : ప్యాపిలి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన లారీ క్లీనరు తెలుగు నాగరాజు (50) కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల కారణంగా బుధవారంఉదయం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. గురువారం మృతుడి అంత్యక్రియల్లో డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం, ఉపాధ్యక్షులు బి.లక్ష్మన్న, కనపకుంట, మాధవరం, బావిపల్లి తదితర గ్రామాల లారీ డ్రైవర్లు అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు.

చిన్నారితో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం

- కాపాడిన ముస్లిం మహిళలు

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని గని గ్రామానికి చెందిన షేక్ రేష్మ ఒక సంవత్సరం పాపతో కలిసి మంచాలకట్ట గ్రామ సమీపంలో ఉన్న ఎస్సార్‌బీసీ కాలవలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించగా ఆ దారిలో వెళ్తున్న ముస్లిం మహిళలు కాపాడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాధితురాలు రేష్మ తెలిపిన వివరాల మేరకు... ఆత్మకూరుకు చెందిన రేష్మ ఐదు సంవత్సరాల క్రితం గడివేముల మండలం గని గ్రామానికి చెందిన షేక్ అంజాద్ భాషతో ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. పెళ్లి జరిగినప్పటి నుండి భర్త అంజద్ భాష, మామ అన్వర్ భాష, అత్త కలీమున్, ఆడపడుచు రేష్మలు కలిసి తరచూ వేధించేవారు. గురువారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్ళిపో అని చెప్పడంతో ఆమె పాపతో నడుచుకుంటూ వచ్చి ఎస్ఆర్బిసి కాలువలో దూకేందుకు యత్నించగా వెలుగోడు పట్టణానికి చెందిన ముస్లింలు ఆటోలో వెళ్తూ చూసి కాపాడారు. ఆమెను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. బాధితురాలు అత్త, మామ, భర్త, ఆడపడుచు వేధింపుల నుండి కాపాడి న్యాయం చేయాలని స్థానిక గడివేముల స్టేషన్లో పోలీసులకు విన్నవించింది.

వేధింపుల నుండి కాపాడాలని రోధిస్తున్న మహిళ

పెండేకంటి వెంకటసుబ్బయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సిబ్బంది

పెండేకంటి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - బనగానపల్లె

మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి పెండేకంటి వెంకటసుబ్బయ్య ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివని యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్, యూనిట్ హెడ్ ధనలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో కర్ణాటక, బీహార్ మాజీ గవర్నర్, శ్రీ హనుమంత రాయ ఏడ్యుకేషనల్, చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపకులు పెండేకంటి వెంకటసుబ్బయ్య 30వ వర్ధంతి నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ యూనిటీ హెడ్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండేకంటి వెంకటసుబ్బయ్య రైతుల జీవన శైలిలో మార్పులు తెచ్చేందుకు కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేశారని, బనగానపల్లె పరిసర ప్రాంతల పేద విద్యార్థులకు టెక్నికల్ విద్యను అందించేందుకు వాసవి పాలిటెక్నిక్, ఐటిఐలను ముందుచూపుతో ఏర్పాటు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్, కెవికె శాస్త్రవేత్తలు కెవి రమణయ్య, బాలరాజు, సుధాకర్, లక్ష్మీ ప్రియా, సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ కానుకలు లెక్కింపు

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్బారాయుడు స్వామి వారికి హుండీలో భక్తులు చెల్లించుకున్న కానుకలను గురువారం దేవదాయ తనిఖీ శాఖ అధికారి శశి కుమార్, ఇఒ రామకృష్ణ ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. ఈ లెక్కింపులో రూ. 22 లక్షల 83 వేలు నగదు, 689 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు. ఈ ఆదాయం గత జూన్ నెల 30 నుంచి నేటి వరకు భక్తులు చెల్లించుకున్న కానుకలని చెప్పారు. నందివర్గం బ్యాంక్ అధికారులు, గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, వీరయ్య స్వామి, మిలటరీ సుబ్బారెడ్డి, దేవస్థానం సిబ్బంది సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి 20వ వార్డు కౌన్సిలర్ హుస్సేన్ బాషా అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పదవ సచివాలయం 21వ అంగన్వాడి కేంద్రంలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి వివరించారు. బాల్య వివాహాలకు అందరూ దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రీస్మ చౌదరి, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కౌన్సిలర్ హుస్సేన్ భాష

ఇష్టారాజ్యంగా సచివాలయ సిబ్బంది విధులు

- బూరుగుల కార్యాలయంలో ముగ్గురే
- రిజిస్టర్‌లో ఒక్కరే సంతకాలు...

ప్రజాశక్తి - ప్యాపిలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ లక్ష్యం ప్యాపిలి మండలంలో నీరుగారు పోతుంది. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పరిపాలన తీసుకెళ్లాలన్న దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ నేడు మండలంలో అన్ని గ్రామ సచివాలయలలోనూ ప్రజలకు సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయి. మండలంలోని బూర్గుల గ్రామ సచివాలయంలో దాదాపు 9 మంది సిబ్బందిని నియమించారు. కానీ కేవలం సచివాలయంలో ముగ్గురు సిబ్బంది మాత్రమే విధుల్లో ఉంటున్నారు. కార్యాలయంలో ఉద్యోగుల రిజిస్టర్ వారం నుంచి కనబడడం లేదని సిబ్బంది సమాధానం చెప్పడం వారి విధుల తీరుకు అద్దం పడుతోంది. సిబ్బంది గంట తర్వాత వెతికి తీయగా రిజిస్టర్లో గత వారం నుంచి ఒకరి సంతకం తప్ప మిగతా అధికారుల సంతకాలే లేవు. పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో ఎక్కడికి వెళ్లారో కిందిస్థాయి సిబ్బందికి తెలియకపోవడం శోచనీయం. మండల అధికారులు పూర్తిగా పర్యవేక్షణ లేకపోవడం వల్లే సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల విధి నిర్వహణ వారు ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి సచివాలయంలో సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని బూరుగుల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

బూరుగుల గ్రామ సచివాలయం

రిజిస్టర్లో సంతకాలు చేయని సచివాలయం సిబ్బంది

రూ. 2.57 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి మండలంలోని నేలంపాడు, రాంపల్లి, పెద్ద భోదనం గ్రామాల్లో రూ.2 కోట్ల 57 లక్షల నిధులతో చేపట్టిన సచివాలయం, ఆయుష్మాన్ భవనం, రైతు భరోసా కేంద్రం, సిసి రోడ్లు, 40వ జాతీయ రహదారి నుండి తారు రోడ్డు తదితర అభివృద్ధి పనులను ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి గురువారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే నేలంపాడుకు రాగానే సర్పంచి పొన్నతోట ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి గుండు సాహెబ్,బాషా, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరభద్రుడు, జెడ్పిటిసి లక్ష్మీదేవి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, గొడిగినూరు ఎంపిటిసి సత్యనారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, గోవిందయ్య, మేకల రమేష్, మేకల రఘురామయ్య, ఎంపిటిసి బేబమ్మ, నరసింహుడు, లక్ష్మిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ వైస్ నరసింహారెడ్డి, బాల ఉషన్ రెడ్డి, బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, బొల్లు భాస్కర్ పిట్టి ఏసన్న ఎంపీడీవో మహమ్మద్ దౌల, తాసిల్దార్ సుభద్రమ్మ, మండల విస్తరణ అధికారి సుదర్శన్ రావు, డిఈఇలు సుబ్బరాయుడు, ఏడిఏ రామ్మోహన్ వ్యవసాయ అధికారి రంగా నేతాజీ, పంచాయతీ కార్యదర్శి సబియా బేగం, విఆర్ఓ వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద భోదనంలో ఆయుష్మాన్ భవనమును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్ర పోటీలకు పేరాయిపల్లె విద్యార్థులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : మండలంలోని పేరాయిపల్లె జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం మహబూబ్ బాషా తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎస్పిజి గ్రౌండ్‌లో ఈ నెల 9న జరిగిన యోగా జిల్లా సెలెక్షన్స్‌లో అండర్-14లో భారతి, బేస్ బాల్‌లో అండర్-17లో చరణ్ కుమార్, అండర్ -14లో జశ్వంత్, అండర్ -17 కబడ్డీలో వినయ్ ఎంపిక అయ్యారన్నారు. ఈ నెల 11న కర్నూల్ స్టేడియంలో జరిగిన తైక్వాండోలో సుజాత, మహబూబ్ బి, డి.సమీరా, సాఫ్ట్ బాల్‌లో అండర్-14లో కాశీవిశ్వనాథ్ ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థిని ఆర్ శాలిని జిల్లా స్థాయి క్రీడలలో రన్నింగ్ 1500 మీటర్లు, 3కెలో ప్రథమ బహుమతిని సాధించినట్లు లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ వెంకయ్య తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కరస్పాండెంట్ వెంకయ్య, ప్రిన్సిపల్ విమాలావతి, పీఈటి డి.హుసేన్ బాషాలు విద్యార్థినిని అభినందించారు.

శాలిని

క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - పగిడ్యాల : ప్రతి క్రీడాకారుడు సామర్థ్యాన్ని పెంపొందించుకొని క్రీడల్లో విజయతీరాన్ని చేరుకోవాలని హెచ్ఎం మధుసూదన్ రావు సూచించారు. ఖోఖో శిక్షణ శిబిరంలోని క్రీడాకారులకు పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మధుసూదన్ రావు, ఇటీవల గ్రూప్ వన్ విజయం సాధించి అసిస్టెంట్ ఆడిటర్‌గా ఎంపికైన బాల గోవిందు గురువారం తగు సూచనలు ఇచ్చారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, క్రీడాశ్రీ తోకల పీతాంబ రెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్షను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అనంతరం బొగ్గులైన్, రైతు నగరం, క్రాంతి నగర్, బొమ్మల సత్రం ఊడుమలపురం, వెంకటేశ్వర పురం తదితర ప్రాంతాల ప్రజలకు వైద్యులు పలు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ అంకిరెడ్డి, వైద్యులు, అర్బన్ హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. **పాములపాడు :** జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ రక్షణ అని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. మండలంలోని మద్దూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. మెడికల్ కౌంటర్లను, ఓపిని, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టిక ఆహార ప్రదర్శనను పరిశీలించారు. తహశీల్దార్ రత్న రాధిక, ఎంపిపి సరోజినీ వర్ధినియా, సర్పంచి అత్తరున్నిషా, ఎంపిటిసి బషీర్ అహ్మద్, ఈవోఆర్‌డి శ్రీనివాసులు నాయుడు, వైద్య అధికారిని నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, వైసిపి మండల నాయకులు రమణారెడ్డి, డైరెక్టర్ రామసుబ్బయ్య, నాయకులు జబ్బారు, మాలిక్, భూమా రాములమ్మ, వేంపేట సర్పంచి మాణిక్యమ్మ, రాజన్న, స్వామి దాసు, దానమయ్య తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండలంలోని మందలూరు గ్రామంలోని సచివాలయం వద్ద సర్పంచ్ నిర్మలమ్మ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. పేషెంట్లకు వైద్యులు గాయత్రి, బాబు, తేజ, దిలీప్ కుమార్‌లు బిపి, షుగర్ తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీవో మధుసూదనరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీర శంకర్ రెడ్డి,వైసిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్మకురు :** ఆత్మకూరు మండలంలోని వడ్లరామాపురం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామిలు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి యేసు లక్ష్మమ్మ, ఎంపిటిసి బాలవేంకటస్వామి, మండల కో ఆప్షన్ సభ్యుడు మౌలాలి, ఎంపీడీఓ మోహన్ కుమార్, డాక్టర్లు పవన్ కుమార్, గోపాల్, గ్రామ సెక్రటరీ బాలనాయక్, సిబ్బంది పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల మండలం పుసులూరు గ్రామంలోని గ్రామ సర్పంచ్ రాము, ఎంపిడిఒ సుగుణ శ్రీ, విస్తరణ అధికారి మహీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తేజశ్విని ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించరు. ముఖ్య అతిథిగా డ్వామా పిడి రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆరోగ్యమ్మ, సిహెచ్ఒలు పాల్గొన్నారు. **చాగలమర్రి :** నంద్యాల జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రం ద్వారా లక్ష మందికి వైద్య సేవలు అందించినట్లు డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ తెలిపారు. మండలంలోని నేలంపాడు గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన వైద్య పరీక్షలు జరిగిన వివరాలను మండల వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్‌ను అడిగి తెలుసుకున్నారు. పరిపాలనాధికారి డాక్టర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. **బేతంచెర్ల :** మండలంలోని హెచ్.కొట్టాల గ్రామంలో సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, మండల కన్వీనర్ కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి, గూని నాగరాజు, నాగరాజు, ఎంపీటీసీ రత్నమ్మ, గోరుమాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, రామానాయుడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని బందర్లపల్లె గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ యాతం స్వర్ణలత, యాతం శివరామిరెడ్డి, వైసిపి యువ నాయకులు పేరం నందకిషోర్ రెడ్డి, పేరం సూర్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో జీవీ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ రాజకుమార్‌లు హాజరయ్యారు. కలవటాల తిమ్మారెడ్డి, పెట్టికోట సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, బందర్ల పల్లె నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాలలో చిన్నారితో ఎమ్మెల్యే శిల్పా

పాములపాడు : పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

కొలిమిగుండ్ల : కంటి అద్దాలను అందజేస్తున్న నాయకులు

నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో...